

మెయిన్‌లో...

అత్యుత్తమ మార్కులతో అల్ఫోర్స్ జయకేతనం


ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి
బుధవారం | 15 మే, 2024 | పేజీలు : 03


# పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో 67.87 శాతం

## రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్

ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి : మే 13న సోమవారం జరిగిన లోక్ సభ ఎన్నికల్లో పెద్దపల్లి పార్లమెంటు పరిధిలో 67.87 శాతం పోలింగ్ నమోదు అయినట్లు పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 2 లక్షల 57 వేల 192 మంది ఓటర్లు ఉండగా, పోలింగ్ నందు ఒక లక్షా 83 వేల 482 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని 71.34 శాతం ఓటింగ్ నమోదు అయిందని, అలాగే రామగుండం అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 2 లక్షల 19 వేల 723 మంది ఓటర్లు ఉండగా, పోలింగ్ నందు ఒక లక్షా 35 వేల 330 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని, 61.59 శాతం పోలింగ్ నమోదైందని తెలిపారు.మంథని అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 2 లక్షల 39 వేల 699 మంది ఓటర్లు ఉండగా, పోలింగ్ నందు ఒక లక్షా 67 వేల 750 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని 69.98 శాతం పోలింగ్ నమోదు అయిందని, ధర్మపురి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ఉన్న 2 లక్షల 30 వేల 786 మంది ఓటర్లు ఉండగా, పోలింగ్ నందు ఒక లక్షా 69 వేల 258 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించు కున్నారని, 73.34 శాతం పోలింగ్ నమోదైందని కలెక్టర్ తెలిపారు.చెన్నూరు అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ఉన్న ఒక లక్షా 93 వేల 778 మంది ఓటర్లు ఉండగా, పోలింగ్ నందు ఒక లక్షా 32 వేల 787 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని 68.53 శాతం , బెల్లంపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ఒక లక్షా 76 వేల 514 మంది ఓటర్లు ఉండగా, పోలింగ్ నందు ఒక లక్షా 25 వేల 255 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని 70.96 శాతం, మంచిర్యాల అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 2 లక్షల 78 వేల 738 మంది ఓటర్లు ఉండగా, పోలింగ్ నందు ఒక లక్షా 69 వేల 591 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని, 60.84 శాతం పోలింగ్ నమోదైందని కలెక్టర్ తెలిపారు.పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో ఉన్న 7 అసెంబ్లీ సెగ్మెంట్ ల పరిధిలో మొత్తం 15 లక్షల 96 వేల 430 మంది ఓటర్లు ఉండగా, సోమవారం జరిగిన లోక్ సభ ఎన్నికల పోలింగ్ లో 10 లక్షల 83 వేల 453 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని, 67.87 శాతం పోలింగ్ నమోదైందని పెద్దపల్లి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

### ఎన్నికల పత్రాల పరిశీలన

లోక్ సభ ఎన్నికల పోలింగ్ సంబంధించిన పత్రాలను పక్కాగా పరిశీలించామని పెద్దపల్లి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. మంగళవారం పెద్దపల్లి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ రామగిరి మండలంలోని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రం స్ట్రాంగ్ రూమ్‌లలో యంత్రాల తరలింపు ప్రక్రియ అనంతరం పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు రావీష్ గుప్తాతో కలిసి పోటీలో ఉన్న అభ్యర్థులు/ఎన్నికల ఏజెంట్లతో పోలింగ్ సంబంధించిన పత్రాలను పరిశీలించారు. పెద్దపల్లి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో ప్రశాంతంగా పోలింగ్ ముగిసిందని, ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని, ప్రతి పోలింగ్ కేంద్రంలో పోలింగ్ ముగిసిన అనంతరం పటిష్ట బందోబస్తు నడుమ ఈవీఎం యంత్రాలను రిసెప్షన్ సెంటర్‌లకు, అక్కడి నుండి స్ట్రాంగ్ రూములకు తరలించామని అన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో ఉన్న 7 అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, గతం కంటే అధిక పోలింగ్ జరిగిన పోలింగ్ కేంద్రాల పత్రాలను పరిశీలించారు. 7 అసెంబ్లీ సెగ్మెంట్లలో జరిగిన పోలింగ్ సరళి వివరాలను రిటర్నింగ్ అధికారి వివరించారు.ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్, సహాయ ఎన్నికల అధికారి జే. అరుణశ్రీ, దివాకర, వి.హనుమా నాయక్, బి.గంగయ్య, చంద్రకళ, సంబంధిత అధికారులు, వివిధ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# భద్రతలో ఓటింగ్ యంత్రాలు



## ఎమ్మెల్యే పదవికి కెటిఆర్ రాజీనామా చేయాలి



# ‘భద్రతా వలయంలో స్ట్రాంగ్‌రూమ్‌లు’



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** ఇవి ఎంల స్ట్రాంగ్ రూంల వద్ద భద్రత కోసం నిరంతరం గట్టి నిఘా ఏర్పాటు చేశామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. పోలింగ్ ప్రక్రియ పూర్తికాగానే కరీంనగర్,చొప్పదండి, మానకొండూర్, హుజురాబాద్, హుస్నాబాద్, సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గాలకు సంబ ంధించిన ఈవీఎంలు కరీంనగర్‌లోని ఎస్సారార్ కళాశాలకు సోమవారం అర్ధరాత్రి వరకు చేరుకున్నాయి. పటిష్టమైన భద్రత మధ్య ప్రత్యేక వాహనాల్లో అధికారులు ఈవీఎంలను తరలించారు. మంగళవారం ఉదయం ఈవీఎంలను స్ట్రాంగ్‌రూంలకు తరలించారు. స్ట్రాంగ్ రూంలలో ఈవీఎంలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, ఎన్నికల సాధారణ పరిశీలకులు అమిత్ కటారియా పరిశీలించారు. ఈవీఎంలకు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. రాజకీయ పార్టీల నాయకుల సమక్షంలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన ఈవీఎంలను వేర్వేరుస్ట్రాంగ్‌రూంలలో భద్రపరిచారు. రూంలకు సిబ్బంది తాళాలు వేసి సీల్ వేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈవీఎంల స్ట్రాంగ్ రూంల వద్ద గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. అదే విధంగా నిరంతరం నిఘా ఉండేలా సిసి కెమెరాలను ఏర్పాటు చేశామని తెలిపారు. ఎన్నికల ప్రక్రియను పూర్తిస్థాయిలో పారదర్శకంగా నిర్వహించామని చెప్పా రు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, అదనపు కలెక్టర్‌లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మి కిరణ్, పూజారి గౌతమి, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు, రామ్మూర్తి, ఏసిపిలు సతీష్ బాబు, శ్రీనివాస్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణారావు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు బాస సత్యనారాయణ రావు, సత్తినేని శ్రీనివాస్, మడుపు మోహన్, బండ రమణారెడ్డి తదితరులున్నారు.

## ఓటు వేస్తూ ఫోన్‌లో చిత్రీకరణ యువకుడిపై కేసు నమోదు

ప్రజాపక్షం/నిర్మల్ రూరల్: నిర్మల్ మండలంలోని ఓ గ్రామానికి చెందిన యువ ఓటరు ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించాడు.తాను ఓటు వేస్తున్న దగా మొబైల్ ఫోన్ లో అధ్యశ్యాలను చిత్రీకరించాడు.దీని గుర్తించిన నిర్మల్ మండలంలోని అనంత పేట గ్రామంలో ఉన్న పోలింగ్ స్టేషన్ నెంబర్ 163 ఎన్నికల పోలింగ్ నిర్వహణ సిబ్బంది తగిన విధంగా మందలించారు.అంతేకాకుండా ఈ విషయాన్ని వెబ్ కాస్టింగ్ లో జిల్లా స్థాయి అధికారులు గమనించి యువకుడి ఫోన్ స్వాధీనం చేసుకున్నారు.నిర్మల్ ఆర్డీవో ఆదేశాల మేరకు ఆ యువకుని పై రూటత్ ఆఫీసర్ అజయ్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన కింద కేసు నమోదు చేశారు.



## పురాతన గ్రామదేవతలకు మహిళలు జలాభిషేకం

ప్రజాపక్షం/ వాంకిడి : వాంకిడి మండలంలోని సరండి గ్రామపంచాయతీ గలా నార్లాపూర్ గ్రామంలోని మహిళలు మంగళవారం సకాలంలో వర్షాలు కురిసి పాడి పంటలతో పంటలు పుష్కలంగా పండాలని, గ్రామంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో సిరిసంపదలతో ఆయురారోగ్యాలతో బాగుండాలని కోరుతూ గ్రామంలోని పురాతన గ్రామదేవతలకు జలాభిషేకం చేశారు. మహిళలు తలపై నీళ్ల బిందెలతో తడిబట్టలతో గ్రామంలో ఊరేగింపుగా నీటిని బిందెలో తీసుకువచ్చి అమ్మవార్లకు అభిషేకం చేసి ప్రత్యేక పూజలు చేశారు.



## ప్రాణహాని లేకుండా బోరుబావుల మూసివేత

### అమ్మ నాన్న ఫౌండేషన్ చైర్మన్ ఆంజనేయులు

ప్రజాపక్షం/లోకేశ్వరం:మండలంలోని ధర్మోర గ్రామంలో తెరిచి ఉన్న బోరుబావులను మూసి వేయడం జరిగిందని అమ్మానాన్న ఫౌండేషన్ చైర్మన్ ఆంజనేయులు తెలియజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎవరికి ప్రాణ హాని జరగకుండా రక్షణ కొరకు ఎలాంటి ప్రమాదం జరగకుండా తెరిచి ఉన్న బోరుబావుల ను మూసి వేయడం జరిగిందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కిరణ్ భూమేష్ పాల్గొన్నారు.



## తూనికాకు కల్లాలు ప్రారంభం

ప్రజా పక్షం/ముత్తారం : పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని రెండు సెక్షన్ల కింద తూనికాకు కల్లాలను ప్రారంభించినట్లు అటవీ శాఖ సెక్షన్ అధికారి నర్సయ్య మంగళవారం తెలిపారు. ముత్తారం ఎ3 సెక్షన్ పరిధిలో అడవి శ్రీరాంపూర్, ముత్తారం బి4 సెక్షన్ పరిధిలో కేశనపల్లి, దర్యపూర్,హరిపురం, మచ్చుపేట, పారుపల్లి, మైదంబండ గ్రామాల్లో ఈ కల్లాలను ఏర్పాట్లు చేసినట్లు ఆయన వివరించారు. తూనికాకు కల్లాలను కూలీలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## ఉప ముఖ్యమంత్రిని కలిసిన మండల కాంగ్రెస్ నాయకులు



ప్రజాపక్షం/దండేపల్లి : ధన్వాడ గ్రామంలో రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు నివాసంలో మంచిర్యాల శాసనసభ్యులు శ్రీ కొక్కిరాల ప్రేంసాగర్ రావుతో కలిసి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను దండేపల్లి మండల కాంగ్రెస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గడ్డం శ్రీనివాస్, జడ్పిటిసి సభ్యురాలు గడ్డం నాగరాణి త్రిమూర్తి, దండేపల్లి ఎంపిటిసి సభ్యుడు ముత్యాల శ్రీనివాస్, మండల కాంగ్రెస్ నాయకుడు బొయిడి వెంగల్ రావు పాల్గొన్నారు.

## బిఎస్ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ డేవిడ్ లాల్‌కు సత్కారం



ప్రజాపక్షం/ బెల్లంపల్లి : పార్లమెంటు ఎన్నికల్లో సమర్థవంతంగా విధులు నిర్వర్తించినందుకు బిఎస్ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ డేవిడ్ లాల్ ను మంగళవారం బెల్లంపల్లి ఎసిపి రవికుమార్ సత్కరించారు. క్రమశిక్షణ, నిబద్ధతతో వారికి అప్పగించిన విధులను సమర్థవంతంగా నిర్వహించినందుకు ఆయనను శాలువాతో సత్కరించి మెమొంటోను అందించారు. ఆయనతోపాటు బెల్లంపల్లి రూరల్ సిఐ అఫ్జలుద్దీన్, ఎస్ఐ నరేష్ ఉన్నారు.

## ప్రైవేట్ కళాశాలల్లో ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

### జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి జి. సజీవన్

ప్రజాపక్షం / ఆసిఫాబాద్ : ప్రసిద్ధ కార్పొరేట్ కళాశాలలో ఇంటర్, ఎంసెట్ కోచింగ్‌లలో ప్రవేశం కొరకు విద్యార్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్ కులముల అభివృద్ధి అధికారి జి. సజీవన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 202425 సంవత్సరానికి గాను ఇంటర్‌లో ప్రవేశం కొరకు ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీ, దివ్యాంగ విద్యార్థులకు ప్రసిద్ధి చెందిన ప్రైవేట్ కళాశాలలో ఈ అవకాశం ఉన్నట్లు తెలిపారు. పదవ తరగతిలో మెరిట్ ఆధారంగా దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు చెప్పారు.

ప్రభుత్వ పాఠశాలలో చదివి 10వ తరగతిలో 7.0 జిపిఎ మార్కులు వచ్చి ఉండాలని సూచించారు. ఇందుకోసం ఇపాస్ వెబ్ సైట్ లో ఆన్ లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తులు సమర్పించేందుకు చివరి తేదీ ఈనెల 30 అని, కళాశాలలో ప్రవేశంకొరకు పూర్తి వివరాలు www.telanganaepass.cgg. gov.inలో పొందుపరిచి ఉన్నవని తెలిపారు. అర్హతగల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఉపాధ్యాయులపై దాడి హేయమైన చర్య

### యాటకరి సాయన్న

ప్రజాపక్షం/నిర్మల్ రూరల్: సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్‌లో నిన్న రాత్రి ఎన్నికల విధులు ముగించుకుని వచ్చిన ఉపాధ్యాయులపై పోలీసుల లాఠీ చార్జ్ చేయడాన్ని పి.ఆర్.టి.యూ నిర్మల్ జిల్లా శాఖ అధ్యక్ష,కార్యదర్శులు యాటకారి సాయన్న,వొడ్నాల రవిరాజ్‌లు ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం అన్ని కేంద్రాలలో పోలింగ్ సిబ్బందికి సమాన రెమ్యూనరేషన్ ఇవ్వాలని నిర్ణయించినప్పటికీ, తక్కువ డబ్బులు ఇస్తూ, ఎందుకు తక్కువ ఇస్తున్నారని ప్రశ్నించినందుకు, ఉపాధ్యాయులపై లాఠీ ఛార్జ్ చేయడం హేయమైన చర్య. ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి,ప్రతికూల పరిస్థితులను సైతం ఎదుర్కొని ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించిన అధికారులకు ఇచ్చే బహుమానం ఇదేనా? ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదే, కారకులైన అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలి. లేనియెడల ఉపాధ్యాయుల తరుపున వారికి న్యాయం జరిగే వరకు ఉద్యమించడానికి సిద్ధంగా ఉంటుంది.



## ఛత్రపతి శంబాజీ మహారాజ్ జయంతి వేడుకలు

ప్రజాపక్షం/ ఆసిఫాబాద్ ప్రతినిధి : కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని ఛత్రపతి శివాజీ మహారాజ్ భవన్ లో మరాఠా సామ్రాజ్య స్థాపకుడైన ఛత్రపతి శివాజీ మహారాజ్ పెద్ద కుమారుడు శంబాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ శివాజీ తర్వాత ఆయన వారసునిగా మరాఠా సామ్రాజ్యాన్ని సుభిక్షంగా పాలించాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు దానపెల్లి దాదారాం, జిల్లా ఉపాధ్యక్షుడు కోలే బిక్కజీ, డివిజన్ ప్రధాన కార్యదర్శి నాగపూర్ మారుతి, కోశాధికారి ఎలుములే దిలీప్, సహాయ కార్యదర్శి బోటుపల్లి ప్రశాంత్, ఆసిఫాబాద్ మండల అధ్యక్షుడు గేడేకార్ సంతోష్ కుమార్, ఉపాధ్యక్షుడు పిప్రే సాయి, నాయకులు నాగపూర్ మనోహర్, భీమనకార్ పోషన్న, కోలే బాలాజీ, ఝాడే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బైంసా వాసులను పరామర్శించిన కుటుంబ సభ్యులు

ప్రజాపక్షం/నిర్మల్ రూరల్: ఈ నెల 9న పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని నిర్మల్ జిల్లా బైంసా పట్టణంలో నిర్వహించిన ఎన్నికల ప్రచార రోడ్ షోలో పాల్గొనడానికి వచ్చిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ సభలో ప్లకార్డులతో నిరసన తెలిపిన వారిలో కొందరు ఇద్దరిపై దాడిచేసి తీవ్రంగా గాయపరచడాన్ని సీసీ ఫుటేజ్ ల ఆధారంగా గుర్తించి పోలీసులు న్యాయస్థానం ఇచ్చిన తీర్పు ఆధారంగా అదిలాబాద్ జైలుకు తరలించారు.ఐదు రోజుల తర్వాత బాధిత కుటుంబాల వారి ఆవేదనను గమనించిన ముధోల్ శాసనసభ్యులు పవర్ రామారావు పటేల్ మంగళవారం ప్రత్యేక బస్సు ఏర్పాటుచేసి అదిలాబాద్ జైలులో ఉన్న సదరు కేసులోని బాధితులను వ్యక్తిగతంగా కలిసేందుకు అవకాశం కల్పించారు. బాధితుల కుటుంబాలు బస్సులో ఆదిలాబాద్‌కి చేరుకోగానే ఆదిలాబాద్ శాసనసభ్యులు పాయల శంకర్, బీజేపీ ఎంపీ అభ్యర్థి గోడెం నగేష్ ఇతర బిజెపి నాయకులు వారిని కలిసి జైలులో ఉన్న బాధితులను కలిసేందుకు స్థానిక ప్రత్యేక న్యాయవాది ద్వారా అవకాశం కల్పించారు. వారికిప్రత్యేక భోజన వసతి ఏర్పాటు చేసి నాయకులు వారికి అక్కడ కావాల్సిన అన్ని సౌకర్యాలను కల్పించారు. పిల్లా పాపాలతో వచ్చిన హనుమాన్ మాలదారులు, ఇతర బాధితుల కుటుంబాలు తమ బాధలను చెప్పుకుంటూ కన్నీళ్ల పర్యంతమయ్యారు.అయితే త్వరలోనే వారికి జైలు నుండి విముక్తి లభిస్తుందని ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని వారు మనోధైర్యాన్ని ఇచ్చారు.



## ఎంబిబిఎస్ కాన్వొకేషన్ పొందిన సక్రపు శైలజ

ప్రజాపక్షం/కుంటాలః మండల కేంద్రానికి చెందిన పి.ఆర్.టి.యు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు సక్రపు గజేందర్ కూతురు శైలజ ఆర్.వి.ఎం. ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ నుండి ఎం.బి.బి.ఎస్ పూర్తి చేసుకుని కన్వోకేషన్ సర్టిఫికెట్ పొందిన సందర్భంగా ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సక్రపు శైలజ మాట్లాడుతూ ఎంబిబిఎస్ పూర్తి చేయాలన్న నా కల,నా తల్లిదండ్రుల సహకారంతో, నాట్యదలతో చదివి ఎంబిబిఎస్ పట్టా పొందడం సంతోషకరంగా ఉందని అన్నారు.ఒక సామాన్య కుటుంబం నుంచి వచ్చిన నేను ఆర్.వి.ఎం. ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ లో ఎంబిబిఎస్ పూర్తి చేసి నందుకు గాను నా తల్లి దండ్రులు ఇచ్చిన సహాయ సహకారాలు ఎప్పటికీ మర్చిపోను అని సూచించారు.డాక్టర్ వృత్తి ఎంతో గౌరవప్రదమైనదని,భవిష్యత్తులో పేద ప్రజలకు సేవ చేసి మంచి డాక్టర్ గా గుర్తింపు పొందాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పి.పి.ఎస్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కృష్ణారావు,దాసరి రమేష్,కొత్త కాపు గంగన్న,సబ్బిడి నర్సయ్య,కె.నారాయణ,తాటి సోమేశ్వర్,పల్లె గజ్జారాం తదితరులు పాల్గొన్నారు.



## కార్పొరేట్ కళాశాలల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

### షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి ఎం.నాగేశ్వర్

ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి : 2024–25 విద్యా సంవత్సరమునకు షెడ్యూల్డు కులాల అభివృద్ధి శాఖ వారిచే కార్పొరేట్ కళాశాలలో ప్రవేశం కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి ఎం. నాగేశ్వర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024 మార్చిలో 10వ తరగతి పరీక్షలలో 7.0 జిపిఏ కంటే ఎక్కువ మార్కులు వచ్చిన ఎస్సీ,ఎస్టీ, బి.సి,ఇ.బి.సి, మైనార్టీ, డిజేబుల్డ్ గ్రామీణ ప్రాంత విద్యార్థులు www.telanganaepass.cgg.gov.inలో మే 30 లోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ, ఎయిడెడ్, ఆశ్రమ, ప్రభుత్వవసతి గృహాలు, కెజిబివి పాఠశాలలు, ప్రభుత్వ గురుకుల పాఠశాలలు, నవోదయ, ఆదర్శ పాఠశాలలు, కేంద్రీ య విద్యాలయాలలో ఉత్తీర్ణులైన విద్యార్థులు మాత్రమే దరఖాస్తు చేసుకొనుటకు అర్హులు అని,వారు తప్పనిసరిగా గడిచిన ఏడు సం.ల స్టడీ సర్టిఫికెట్స్, మీ సేవా నుండి పొందిన కుల ధృవీకరణ పత్రము, ఆదాయ ధృవీకరణ పత్రం, 10వ తరగతి మెమో, ఆధార్ కార్డు, రేషన్ కార్డులను ఆన్లైన్‌లో అప్లోడ్ చేయాలని తెలిపారు. అదేవిధంగా బెస్ట్ అవైల బుల్ స్కూల్ పథకము నందు ఉత్తీర్ణులైన విద్యార్థులు సిబియస్ఇ ప్రభుత్వ పాఠశాలల్లో కేంద్రీయ విద్యాలయాలు, నవోదయ విద్యాలయాల్లో చదివిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు అని, వారి ఎస్.ఎస్.సి., ఇతర వివరాలను కార్యాలయం పని దినాలలో సమీకృత జిల్లా కలెక్టరేట్ భవనంలోని జిల్లా షెడ్యూల్డు కులాల అభివృద్ధి అధికారి కార్యాలయం, పెద్దపల్లి నందు సంప్రదించి ఆన్లైన్(ఈపాస్ వెబ్సైట్) వారి వివరాలు నమోదు చేసుకోవాలని తెలిపారు.

# డిప్యూటీ సిఎంకు ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు



ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ : తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క మంథని పర్యటనలో భాగంగా మంథనికి వెళుతుండగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలో అయ్యప్ప గుడి వద్ద ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కు పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు, కాంగ్రెస్ నాయకులు ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ప్రజాపక్షం/ రామగిరి : పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ క్రాస్ రోడ్డు వద్ద తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వైనాల రాజు ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు మంగళవారం ఘన స్వాగతం పలికారు. కాటారం మండలంలోని ధన్వాడలో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించే శ్రీ దత్తాత్రేయ స్వామి వారి మూడవ వార్షికోత్సవ సందర్భంగా వెళుతున్న సమయంలో ఉపముఖ్యమంత్రి అయిన తర్వాత మొదటిసారిగా కమాన్పూర్ వద్ద కాంగ్రెస్ శ్రేణులు భారీ ఎత్తున హాజరై ఆయనకు పూలమాలలతో ఘనంగా సన్మానం జరిపారు. ఆయనతోపాటు పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ ఠాగూర్ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సోదరుడు కాంగ్రెస్ నేత దుద్దిళ్ల శీను బాబు, అలాగే సన్మానం చేసిన వారిలో మాజీ ఎంపీపీ కొల్లేటి మారుతి, సింగల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కర రావు, కాంగ్రెస్ మైనార్టీ సెల్ నాయకుడు సయ్యద్ అన్వర్, తాజా మాజీ సర్పంచ్ లు ఆకుల ఓదెలు, కటకం రవీందర్, తొగరి అన్నాపూర్ణ,అశోక్, ఎంపీటీసీ శేవ్వా శంకర్, పెద్దపెల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి భూంపల్లి రాజయ్య, నాయకులు ఇనగంటి రామా రావు, తదితరులు భట్టి విక్రమార్కను ఘనంగా సన్మానించారు.



ప్రజాపక్షం/సుల్తానాబాద్ : తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క మంథని పర్యటనలో భాగంగా మంగళవారం సుల్తానాబాద్లో నాయకులు ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. స్వాగతం పలికిన వారిలో నాయకులు అంతటి అన్నయ్య గౌడ్, ధనాయక్ దామోదర్ రావు, శ్రీగిరి శ్రీనివాస్, సాయిరి మహేందర్, ముత్యాల రవీందర్, ఉస్తేం గణేష్ ,కుమార్ కిషోర్, శివకృష్ణ , చిలుక సతీష్, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు , తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపక్షం/మంథని: రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొట్ట మొదటి సారిగా మంథనికి వచ్చిన డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్కకు మంథని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. జయ శంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం ధన్వాడ గ్రామంలో మంత్రి శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో జరిగిన శ్రీ దత్తాత్రేయస్వామి వార్షికోత్సవ వేడుకలను హాజరయ్యేందుకు ఎమ్మెల్యేలు విజయరమణ రావు, ఠాకూర్ మక్కాన్ సింగ్తో కలిసి వెళ్తున్న డిప్యూటీ సీఎంను మంథని పట్టణంలో పాత పెట్రోల్ బంకు వద్ద మంత్రి సోదరుడు శ్రీపాద ట్రస్టు చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబుతో పాటు పార్టీ శ్రేణులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రు రమా సురేష్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు ఐలి ప్రసాద్, పీఏసీఎస్ చైర్మన్ కొత్త శ్రీనివాస్, ఎంపీపీ కొండ శంకర్, మున్సిపల్ వైస్ చైర్మన్ సీపతి బానయ్యతో పాటు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





ప్రజాపక్షం/కరీంనగర్: మంత్రి శ్రీధర్‌బాబు స్వగ్రామం ధన్వాడలో శ్రీదత్తాత్రేయ ఆలయ వార్షికోత్సంలో పాల్గొనడానికి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కరీంనగర్ మీదుగా మంథని వెళ్తున్న క్రమంలో సుడా చైర్మన్ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బైపాస్‌లోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద స్వాగతం పలికారు. స్వాగతం పలికిన వారిలో మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, కొరివి అరుణ్ కుమార్, శ్రావణ్ నాయక్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, బొబ్బిలి విక్టర్, కుర్ర పోచయ్య, పోరండ్ల రమేష్, దిలీప్ కుమార్, నాగుల సతీష్, కొట్టె ప్రభాకర్, దీకొండ శేఖర్, ఖలీల్, సతీష్ రావు, కూడలి శిరీష్, ఉప్పరి అజయ్ తదితరులున్నారు.

# దర్గాను సందర్శించిన కెటిఆర్



ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట : ఎల్లారెడ్డిపేట మండలం సింగారం గ్రామానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సిరిసిల్లా శాసనసభ్యుడు కేటీఆర్ మంగళవారం సందర్శించారు.దర్గా నిర్వాహకులు అజీజ్ బాయి ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం కేటీఆర్ దర్గావద్ద పూజ చేసి చాదర్‌ను కప్పారు.కార్యక్రమంలో ఆయన వెంట నాఫ్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావ్,ఐడీసీఎంఎస్ చీటిల క్రిష్ణరావ్, సింగిల్విండో అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి,సెస్ డైరెక్టర్ కృష్ణహరి,అందెసుభాష్,బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

## రామగిరి ఖిల్లాకు నిధులు కేటాయించాలని డిప్యూటీ సిఎంకు వినతి

ప్రజాపక్షం/రామగిరి : ప్రముఖ పర్యాటక క్షేత్రమైన రామగిరి ఖిల్లా కు నిధులు కేటాయించాలని మంగళవారం డిప్యూటీ సిఎం బట్టి విక్రమార్క కు మండల యూత్ కాంగ్రెస్ నాయకులు రంగం దశరథం కోరారు. పెద్దపల్లి జిల్లా మంథని నియోజకవర్గానికి డిప్యూటీ సిఎం బట్టి విక్రమార్క వచ్చిన సందర్భంగా ఆయనను మర్యాద పూర్వకంగా కలిశారు. రామగిరిఖిల్లా కు గతంలో ఎంతో చరిత్ర ఉందని, గత ప్రభుత్వ హయంలో ఎలాంటి నిధులుకేటాయించకపోవడంతో అభివృద్ధి నిలిచిపోయిందన్నారు. మంత్రి శ్రీధర్ బాబు నేతృత్వంలో అభివృద్ధి కొరకై నిధులు కేటాయించాలని కోరగా ఆయన సానుకూలంగా స్పందించినట్లు దశరథం తెలిపారు. ఈ కార్యక్రమంలో బేగంపేట్ కాంగ్రెస్ నాయకులు సందేల కుమార్, మదాసు శ్రీనివాస్, ఓజ్జ శ్రీనివాస్, గంధం రమేష్, రేగుల్ల రాజేశం,తీగల రాయమల్లు, తదితరులు పాల్గొన్నారు.

## గెలుపుధీమాలో పలు పార్టీలు

ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట : ఎల్లారెడ్డిపేట మండలంలోని రాజకీయ పార్టీలు గెలుపుదీమాతో పలుపార్టీలు ఉన్నాయి. ఎవరికి వారే మేం గెలస్తున్నామని ప్రకటనలు చేస్తున్నారు. సోమవారంతో ఓట్ల పండుగ ముగిసింది. ఫలితాలు జూన్ నాలుగోతారీఖు వరకు వేచి ఉండాల్సిందేనని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికలలో ఖర్చు పెట్టిన డబ్బులు,కొందరిని డబ్బులకు,మద్యానికి ప్రలోభాలకు లోబర్చినా ఓటర్లు మాత్రం ఎవరికి వేయాలో వారికి వేశామని చెబుతున్నారు. ఏది ఏమైన జాతీయ పార్టీలలో ఫలితాలు వచ్చేవరకు ఎవరు గెలుపు ఉంటుందోనని గుబులు పుట్టుకుంది. ప్రజల నాడి పట్టుకుని వారి సమస్యలు తీర్చేవారికి విజయం వరిస్తుందని ఓటర్లు పేర్కొన్నారు.

## శేష వస్త్రం అందజేత



ప్రజాపక్షం /సుల్తానాబాద్ : సుల్తానాబాద్ పట్టణం లోని శ్రీ శివాలయం లో ఆలయ కమిటీ చైర్మన్ అల్లెంకి సత్యనారాయణభాగ్యలక్ష్మి దంపతుల వివాహ మహోత్సవం సందర్భంగా మంగళవారం స్వామి వారి శేష వస్త్రాన్ని అందజేసిన ఆలయ ప్రధాన అర్చకులు వల్లకొండ మఠం మహేష్, వల్లకొండ మఠం రమేష్, ఆదిత్యలు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ డైరెక్టర్లు దూడం లింగమూర్తి, గందె రాజు, భక్త బృందం అల్లెంకి ఆనందం, కొమురవెల్లి ప్రభాకర్, పలువురు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులపై లాఠీచార్జీ అమానుషం

ప్రజాపక్షం/జగిత్యాల జిల్లా ప్రతినిధి : కేంద్ర ఎన్నికల కమిషన్ ఉత్తర్వులు జీవో నెంబర్ 596 ప్రకారం ఎన్నికల విధులు నిర్వహించిన ఉద్యోగులకు రావాల్సిన రెమ్యునరేషన్ అడిగిన ఉద్యోగులపై లాఠీచార్జీ చేయడం సరైనది కాదని పిఆర్‌టియూ జగిత్యాల జిల్లా శాఖ తీవ్రంగా ఖండిస్తూ, లాఠీచార్జీ గావించిన అధికారులపై, పోలీసులపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఉదయం నుండి ఉద్యోగులకు రావాల్సిన రెమ్యునరేషన్ ఉత్తర్వులకు అనుగుణంగా, మిగతా అన్ని జిల్లాల్లో అధికారులు చెల్లించిన విధంగా చెల్లించాలని ప్రాతినిధ్యం చేసినా, అధికారులు చెల్లించకుండా అమానుషంగా ఉపాధ్యాయులపై లాఠీచార్జీ చేయడం సరైంది కాదని, అధికారుల తీరు సరైనది కాదని భావిస్తూ అందుకు కారకులైన అధికారులపై చర్యలు తీసుకునే వరకు పోరాటం చేస్తామని పిఆర్‌టియూ జగిత్యాల జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యాళ్ల అమర్‌నాథ్ రెడ్డి, బోయినిపల్లి ఆనంద్ రావు తెలిపారు.

## మాజీ ఎస్‌సి కార్పొరేషన్ చైర్మన్ జన్మదిన వేడుకలు

ప్రజాపక్షం/మల్లాపూర్ : ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం అహర్నిశలు కొట్లాడిన తెలంగాణ రాష్ట్ర మొదటి ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి జన్మదిన వేడుకలను ఉద్యమకారుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు పాలేపు దిలీప్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ మేరకు సంగెం శ్రీరాంపూర్ గ్రామంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. రానున్న రోజుల్లో ఉద్యమకారులకు ప్రభుత్వం ఇంటి స్థలాలు ఇచ్చేలా పిడమర్తి రవి నాయకత్వంలో పోరాటం చేస్తామని అన్నారు. కార్యక్రమంలో సంజీవ రెడ్డి, మల్లయ్య, బాబన్న, శేఖర్, మోహన్, గంగన్న, సాయన్న, వినోద్, పెద్ద గంగన్న తదితరులు ఉన్నారు.

## ఘనంగా గుండాటి సందీప్‌రెడ్డి జన్మదిన వేడుకలు

ప్రజాపక్షం/వెల్గటూర్ : తాజా మాజీ ఉప సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు గుండాటి సందీప్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం మండల కేంద్రంలో పిసిసి మెంబర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తాటిపర్తి శైలేందర్ రెడ్డి సమక్షంలో కేక్ కట్ చేశారు. అనంతరం నాని యూత్ సభ్యుల ఆధ్వర్యంలో సందీప్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మెరుగు మురళి గౌడ్, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు అనుముల మంజుల, బిసి సెల్ అధ్యక్షుడు బందెల ఉదయ్ గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పూదరి రమేష్, మండల ఉపాధ్యాక్షుడు గొల్ల తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# కొత్త చట్టాలపై అవగాహన పెంచుకోవాలి



ప్రజాపక్షం/మెట్ పల్లి : మూడు నూతన చట్టసవరణ బిల్లులపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని మండల లీగల్ సర్వీసెస్ చైర్మన్ కె. పావని అన్నారు. ఈ సందర్భంగా ఏర్పటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆమె మాట్లాడుతూ, గత సంవత్సరం భారత పార్లమెంట్ ఆమోదించిన భారతీయ న్యాయ సన్నిహిత బిల్లు, భారతీయ సాక్ష్య బిల్లు మరియు నాగరిక్ సురక్షా సన్నిహిత బిల్లులపై న్యాయాధికారులు, న్యాయవాదులతో పాటు ప్రజలు కక్షిదారులు కూడా అధ్యయనం చేసి అవగాహన పెంచుకోవాల్సి ఉందన్నారు. ఈ సదస్సులో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ మాధవి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి, ప్రధాన కార్యదర్శి తునికి వేణుగోపాల్, ఉపాధ్యక్షుడు ఎల్ముల రాంబాబు, న్యాయవాదులు కోటగికి వెంకటస్వామి, మగ్గిడి వెంకట నర్సయ్య, కోట రాజారెడ్డి, జేడీ సుధాకర్, పసునూరి శ్రీనివాస్, హరిభూషన్, నర్సయ్య, కోల అశోక్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# నయాపైసా ఖర్చు పెట్టకున్నా గెలవబోతున్నా..

కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావు ధీమా



ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి : కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గంలో తాను నయా పైసా ఖర్చు పెట్టకుండా, డబ్బులు, ప్రలోభాలకు గురిచేయకుండా ప్రజాసంక్షేమమే లక్ష్యంగా పోటీ చేసి ఎంపీగా గెలవబోతున్నానని కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం కరీంనగర్ ప్రెస్‌భవన్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బిజెపి అభ్యర్థి బండి సంజయ్ ఎన్ని డ్రామాలు, జిమ్మిక్కులు చేసినా తమదే విజయమన్నారు. ఆయన అక్రమ సంపాదనతో వందలాది కోట్లు ఖర్చు పెట్టినా శూన్యమన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్‌తో పాటు ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, నాయకులు, కార్యకర్తలు, ఎన్నికలను చాలెంజ్‌గా తీసుకుని విస్తృతంగా కాంగ్రెస్ విజయానికి కృషి చేశారన్నారు. పదిహేను రోజుల్లో రోడ్ షోలు, కార్నర్ మీటింగ్‌ల ద్వారా 40 మండలాల్లో 6 మున్సిపాలిటీల్లో, కార్పోరేషన్లలతో పాటు సీఎం సభల ద్వారా సుమారు 15 లక్షల మందిని కలవడం జరిగిందన్నారు. హుజురాబాద్, సిరిసిల్లలో జరిగిన రేవంత్ రెడ్డి జనజాతర సభలు విజయవంతం అయినప్పటికీ, కరీంనగర్‌లో చేపట్టిన జనజాతర సభకు ప్రకృతి అనుకూలించక రేవంత్ రెడ్డి రాలేకపోవడం జరిగిందన్నారు. 70 వేల మందితో చరిత్రలో నిలిచిపోయే విధంగా కరీంనగర్‌లో రోడ్ షో చేపట్టామన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను ప్రజల్లోకి తీసుకువెళ్లడంలో విజయవంతమయ్యామన్నారు. కాంగ్రెస్‌కు ప్రజాదరణ ద్వారా ఎక్కడికెళ్లినా అపూర్వ స్వాగతం లభించిందన్నారు. అందుకు పేరు పేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. సమావేశంలో నాయకులు కోడూరు సత్యనారాయణ గౌడ్, వైద్యుల అంజన్ కుమార్, కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, ఆకారపు భాస్కర్ రెడ్డి, నడిపెల్లి అశోక్ రావు, నరసింగరావు, శ్రావణ్ నాయక్, దిండిగాల మధు, చింతల కిషన్, భాస్కర్ నాయక్, కుంభాల రాజ్ కుమార్, ఎస్.శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.